# వరమ్మ మొగుడు

"రెండు- ప్రపంచ భార్యలారా ఏకం కండు" అని మా వారు వెళాకోళం చేస్తూ వుండేవారు ఢిల్లీలో వున్నప్పుడు మా లేడీస్ అంతా ఒకచోటచేరిపిండిరుబ్బింగు, హస్కు, ఓడియాలు. అప్పడాలు, వడ్బళ్ళు పెట్టడం యిత్యాది విషయాలపై సమావేశాలు జరిపినప్పుడు....కొత్త చోటమహా నగరాల్లో భర్తలం ఫ్రెండ్లతాలూకు భార్యామణులే ఇతర మణులకుఫ్రెండవుతారు. కాని మనొకరు కాదు గదా ఇరుగూ పొరుగూ తప్ప. వరమ్మ గారు నా కిలాంటి ఫ్రెండ్సు క్లోజప్పులో ఆవిడ కేర్‌లెస్‌గానూ లాంగ్ షాట్‌లో వయ్యారంగానూ వుండేది. వాళ్ళయన "వరం-వరం" అని కంగారుగా అవిడ్ని పిలుస్తూంటే "వరలక్ష్మి" అని పిలవరాదా అని అవిడ కించిత్తు కోపం చేసుకుంటూ వుండేది. అ చాదస్తపు పురుషుడి మీద. ఆయన్ని సీతారామూర్తిగారని అంతా అనేవారు.

వరమ్మగారు అట్టే నీట్‌గా టీకుటాగ్గా కనిపించక పోయినా అవిడ కలుగోలు తనం అవిడ చిరునవ్వూ మెస్మరైజ్ చేసి అవిడలోపాలను కప్పిబుచ్చేవి. సీతారామమూర్తిగారు ఆవిడకు తగిన భర్త కాదని ఓ పదినిముషాలు పలకరిస్తే తెలిసిపోతుంది. కాని ఎవరెవరికితగిన భర్త భార్యఅవునో కావో చర్చించటం మన పని కాదుగదా! వరమ్మగారూ ఆవిడ భర్త ఎవ

రింటికేనా పెత్తనానికి బయల్దేరారంటే-ఆయన రోడ్డుమీద చేసే గొడవకి అవిడకు తల కొట్టేసినట్లుండేది. చిన్న పిల్లను గదమాయించినట్లు గదమాయించేవాడు. "వరమ్మా—ఇటూ-ఇటూ- తొక్కుతావు. రోడ్డుమీద—పిల్లడు జాగ్రత్త-జారిపోతాడు-గబగబనడు-" అంటూ పెద్ద కేకలు పెడుతూ అవిడ్ని సతాయించేవాడు. ఆయన అర్భాటం చూసి అవిడ ముఖం ఎర్రగా ఉక్కు రోషంతో కందిపోయేది.

"మాష్టారూ-మా ఫిమేల్సుని రోడ్డుమీద నడిచేప్పుడు నేను అన్ని జాగ్రత్తలూ తీసుకుంటాను. ఏ బండో, స్కూటరో, కారో, గుద్దేస్తే మన పని ఏంగాను—మన ఫిమేల్సుకి రోడ్డుమీద నడవటం తెలీదండీ. మన జాగ్రత్తలో మనం వుండాలి." అనిచింకిలెక్చర్లిచ్చేవాడు. వచ్చగా సన్నగా, నాజూగ్గావున్న అవిడ్ని పల్లెటూరు బైతును చూసినట్లు చూసేవాడు. లాంతరు స్తంభం దగ్గరకాని, రోడ్డు మొగలోకాని, తూము మీద కూర్చో పెట్టికాని, ఇంటి గుమ్మంలో కాని నిలబెట్టి మాష్టారు ఇది వినండి"అని అంటూ గంటల తరబడి కాళ్ళు పీక్కు పోతున్నా వదలకుండా "హస్కు కొట్టేవాడు. మూర్తిగారి చింకి లెక్చర్లని అయిన మాట్లానిసదంతా ఓ పుస్తకం వేస్తే ఆటువంటి కేరక్టరును డిస్కవర్ చేసినందుకు ఆంధ్రదేశమంతా మా వారికి ఋణపడిపోయి వుండును.

సిగరెట్ కాల్చడు, పాన్ వేసుకోడు, సైకిలు కాల్నడక తప్ప చచ్చినా బస్సెక్కడు. తప్పకపోతే ఫామిలీని బస్సెక్కించి తను సైకిలు మీద ఫాలో అవుతాడు. కొన్ని మైళ్ళు వెనకబడినా సరే లెక్కచేయకుండా చాలా జాగ్రత్త— పొదుపు—విట్ని మించిన చాదస్తం.... సెలవు రోజుల్లో మా ఇంట్లో ఫ్రెండ్సంతా ఆయన అడ్వెంచర్స్ చెప్పుకొని ఆనందిస్తూండగా "మాష్టారూ" అంటూ ఆయనే వచ్చేవాడు. అంతా నిశ్శబ్దంగా వుండేసరికి మొదట్లో ఆయనకు బోధపడేది కాదు. తరువాత కోపం వచ్చేది.


సీతారామమూర్తిగారికి ఈ విషయం మాట్లాడొచ్చు. యిది మాట్లాడకూడదు అని తెలినేది కాదు. అయనకు ప్రమోషన్లు వచ్చేవి కావు. ఇనె

ఫెషంటని ఆఫీసులో పేరొచ్చేసింది. తన కళ్ళ ముందు ఢిల్లీ వచ్చిన వాళ్ళంత పెద్ద పెద్ద జాబ్స్‌లోకి వెళ్తుంటే ఈయన మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అంటే అక్కడే అన్నట్లు వుండేవారు. మళ్ళీ యం. ఎ. బి. యల్. చదివానని లా డిగ్రీ వున్న పోస్టుగ్రాడ్యుయేటు వెధవ యుడిసీగా వుండిపోవడవేమిటని గోలపెడుతూ వుండేవాడు. బాస్‌ని సుముఖుడ్ని చేసుకోవడానికి కందిపొడుం, గోంగూర, ఆవకాయ, కొరివికారం యిచ్చి యింటికి భోజనానికి పిలిచి పాత ట్రిక్కులన్నీ ప్రయోగించేవాడు. ఆ వచ్చిన కొత్త బాస్ కూడా "మూర్తిగారు వాదస్తుండంటీ" అని ఎక్కడో పుటిక్కని నోరు జారగారనే "చూశారా-మాష్టారూ-ఇది కలియుగం-కంది పొడుం తిన్నడా".... అని ఏకరువు పెట్టేవాడు ఆయన వాళ్ళ అబ్బాయి పొట్ట వచ్చిందని కాళ్ళు వాచాయని, వాళ్ళావిడ రాత్రిలా పేడిచేసి దగ్గుతోందనీ, తనకు లూజ్ మోషన్సు అయ్యాయని టైలరు కుట్టిన రవిక ఇరుగ్గా వుందనీ, వాళ్ళవిడ అందని సబ్బు బిళ్ళ ట్రాతూంలోంచి మాయమైందనీ, ఇంటివాడి గెస్టువాళ్ళ మిసెస్‌కేసి క్రూరంగా చూస్తున్నాడనీ, సైకిలు ముందు చక్రంలో గాలి తగ్గిపోతూ వుంటుదవి దోమలమీద రాసిన వ్యాసం వాళ్లావిడ మెచ్చుకుందనీ, వాళ్ళ బాస్ ఆ వ్యాసం చదివి నవ్వలేదని హిందీరాదని, ఆవిడ్ని సైకిలు వెనక కూర్చో పెట్టుకొని తొక్కుతూ పేవ్‌మెంట్‌మీద పడేసినా ఎక్కడా గీసుకుపోలేదనీ యిలా "చెదారేర్–చీదారేర్‌అంతా పోగుచేసి అవతలి వాళ్ళను బోర్ కొట్టేస్తు ఉండేవాడు ఆయన స్తమానూ తను చాలా ప్రిన్సుపుల్డు మ్యాన్నని సోదాహరణలతో సొంత హస్కుకొడ్తూ వుండేవాడు. "జాగ్రత్తగా వుండాలంటీ మనం జాగ్రత్తగా వుండాల్సిందే" అంటూ జాగ్రత్తోపన్యాసాల వర్షం కురిపించేవాడు.

మూర్తిగారు సైకిలు గురించి ఒక కార్టూన్ కథ రాయొచ్చునంటారు ఆయన మిత్రులు. ఇంటికిగాని సైకిలుకిగాని ఆయన తాళం వెయ్యటాన్ని ఒక చార్లీ చాపిన్‌లాటివాడు మాత్రమే అనుకరించగలడు. పాలవాడికి డబ్బిచ్చాక పదిమాట్లు వాడి దగ్గరకి కెళ్లి "ఇచ్చాన్సుమా–జాగ్రత్త–లెక్కట్టుకో పద్దెనిమిది రూపాయల పదహారు నయాపైసాలు5 అనేవాడు."వెళ్ళవయ్యా

అని ఏక వచనం ప్రయోగించే వరకూ వాడు మర్చిపోతాడేమోనని విసిగించే వాడు.

అంటువంటి మూర్తిగారి వద్ద మవారోసారి బుద్ధి గడ్డితిని పాతిక రూపాయలు చేబదులు తీసుకున్నారు.



“జాగ్రత్తండి మేష్టారూ-పాతిక-ఐదైదు రూపాయల నోట్లు-మర్చిపోకండి. మళ్ళీ ఫస్టు తారిక్కు యిచ్చేస్తారు కదూ-బాబ్బాబు-డబ్బు దగ్గర స్నేహాలు చెడిపోతాయి. ఫస్ట్ తారీక్కు యిచ్చేయండి. పాతిక — ఐదైదు

రూపాయల నోట్లు" అని కేకలు పెట్టి అప్పగింతలు పెడుతూంటే మావా రికి తల కొట్టేసినట్లు యిందట—ఈ యాగీ చూసి.

ఫస్ట్ తారీకు వారం రోజులుండనగా "మాస్టారూ ఫస్ట్ తారీకు—పాతిక—మర్చిపోకండి" అని జ్ఞాపకం చేస్తూ అందర్లోనూ గుర్తు చేసి "క్షమించండి—జాగ్రత్త కోసం అంటున్నాను" అని చివరకు యిచ్చేశాక-భేష్ మీరందర్లాటి వారు కాదండీ! అన్నమాట ప్రకారం మీలా నిలబడే వారెవరండీ అని మెచ్చుకొంటూ ఓ సర్టిఫికేటు పారేశాడు.

ఆయన దగ్గర చేబదులు తీసుకోవటం ఒక పనిష్మెంట్, ఒక సుదీర్ఘమైన విషాదకరమైన అనుభవం. యాగీ-అల్లరినూ-వరహ్మగారెలా వేగుతుందో తలుచుకుంటే ఆశ్చర్యం నవ్వూ వస్తాయి.మారుతున్నకాలంతో మారనిమర మేకులాటి మన స్తత్వం మూర్తిగారిది. ఆయన చాదస్తం గురించి ఎవరైనా ఒక చమత్కారమైన నవల వ్రాయొచ్చు — వరహ్మ మొగుడూ జిందాబాద్!